సి.బి.యస్. సి – ప్రశ్నాపత్రము– 2019

మార్కింగ్ స్కీమ్

విషయం: తెలుగు (107) తరగతి : 12 వ

సూచనలు:–

1. విద్యార్థి మొత్తం జవాబుల్ని వ్యవహారిక భాషలోకాని లేదా గ్రాంధిక భాషలోకాని రాయాలి. ఒక ప్రశ్నకు వ్యవహారికంలో మరో ప్రశ్నకు గ్రాంధికములో జవాబులు రాయకూడదు.
2. అక్షర దోషాల్లో ఒక్కొక్కదానికి 1/8 వంతున మార్కులు తగ్గించాలి. ఈ తగ్గింపు ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కుల్లో 1/5 వ వంతుకు మించగూడదు. ఒకేదోషం పలుమార్లు ఆ వృత్తి అయినా దాన్ని ఒకదోషంగానే గుర్తించాలి.
3. ఒకే సమాధానం రెండుసార్లు రాసినా అడిగిన ప్రశ్నలకంటే ఎక్కువ సమాధానాలు రాసినా అన్నింటినీ మూల్యాంకనం చేసి ఎక్కువ మార్కులు వచ్చిన వానిని గణించాలి.
4. మొత్తం మార్కులను కూడిన తర్వాత వచ్చే 1/2 మార్కును తర్వాతి పూర్ణాంకంగా సూచించాలి.
5. మూల్యాంకనం విద్యార్థుల్ని ప్రోత్సహించే విధంగా సాగాలి. అయితే విద్యాప్రమాణాలను కాపాడడం కూడా మూల్యాంక కర్తల విధి అని గ్రహించ మనవి.

విభాగము – ఎ

1) క్రింది వానిలో ఒకదానికి గణ విభజన చేసి పద్యలక్షణాలతో సమన్వయం చేయండి.

తమ కార్యంబు పరిత్యజించి యువరార్ధప్రాపకుల్ సజ్జనుల్

*గురు లఘువులు గుర్తించి, మత్తేభం అని వ్రాసినందుకు – 1 మా

* పద్య లక్షణం రాసినందుకు – 2 మా

* యతి ప్రాసలు గుర్తించి సమన్వయంరాసినందుకు – 2 మా

ii) కొంచ మైనను తగపంచి కుడువమేలు

- గురు లఘువులు గుర్తించి తేటగీతి అని వ్రాసినందుకు – 2 మా
- యతి ప్రాసలు గుర్తించినందుకు 1 మా
- పద్య లక్షణములు రాసినందుకు – 2 మా

ఆ) క్రింది వానిలో రెండింటికి అలంకారం గుర్తించి, లక్ష్యలక్షణ సమన్వయం చేయండి? 2x5= 10

i)ఆహారము కోసం వెదుకుచూ__..

i) అర్థాంతరన్యాసాలంకారం అని రాసినందుకు 1 మా

ii) అలంకార లక్షణం రాసినందుకు 2 మా

iii) ఉదాహరణను సమన్వయం చేసినందుకు 2 మా

ii) ఓ రాజా నీ కీర్తి_____.

- ఉపమాలంకారం అని గుర్తించి నందుకు 1 మా
- అలంకారం యొక్క లక్షణం రాసినందుకు 2 మా
- ఉదాహరణను సమన్వయం చేసినందుకు 2 మా

iii)ఈ చీకటి చక్రవాక_____.

- ఉత్ప్రేక్షలంకారం అని రాసినందుకు 1 మా
- అలంకారం యొక్క లక్షణం రాసినందుకు 2 మా
- ఉదాహరణను సమన్వయం చేసినందుకు 2 మా

2. ఈక్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి . 1x7=7

మానవ జాతికి సంబంధించి ఒక విశిష్టమైన నిధి శక్తి ఏమిటంటే విషయాలను మానవ జాతి అభివృద్ధికి ఉన్నతి జీవితానికి సంబంధించిన మార్పులను తీసురావాలి అనే అంతర్గత తృష్ణ, ఆ తృష్ణ సృజనాత్మకత కోరిక అవ్వడం వలన అది మానవాళిని నాగరికత ప్రపంచంలో మనుగడ సాధించటానికి అనుగుణంగా మార్పులు తీసుకోవడానికి దారి తీసింది. ఈ తృష్ణ సృజనాత్మక కోరిక చురుగ్గా ఉన్నంతకాలం జీవిత ప్రయాణం వృద్ధి చెందుతుంది. సమాజము నాగరికతా ప్రయాణాల పైపు అభివృద్ధి సాధిస్తుంది. ఈ సృజనాత్మకత చురుగ్గా లేకపోతే ఇది స్తబ్దతకి, క్షయమునకు దారి తీస్తుంది. ఆ విధంగా చురుగ్గా సృజనాత్మకతంగా ఉండాలి. మానవ సంక్షోభానికి మూల కారణము సృజనాత్మకతను అణిచివేయటమే స్వాతంత్ర్యానికి సృజనాత్మకతకు అవినాభావ సంబంధం ఉన్నది. ఈ రెండూ కలిసి మాన అభివృద్ధి కి సంక్షేమానికి ప్రేరణ లాంటివి. స్వేచ్ఛ అనేది సృజనాత్మకతకు చాలా అత్యావశ్యకము.

* ఇచ్చిన గద్యాన్ని అర్థం చెడకుండా భావయుక్తంగా అనువాదం చేసినందుకు. 6 మా

* తెలుగు భాషా పదములు వాడినందుకు 1 మా

విభాగం–బి

3.అపరిచిత గద్యము. ప్రశ్నలు **5x2=10**

i. కృష్ణా పత్రిక కీర్తి ఎటువంటిది?

జవాబు: సాంస్కృతిక సాహిత్య రంగాలలో రామానంద ఛటర్జీ నిర్వహించిన మోడరన్ రివ్యూ పత్రికతో పోల్చదగినది కృష్ణాపత్రిక 2 మా

ii) కృష్ణారావు వ్యక్తిత్వంలోని మూడు ప్రధాన గుణాలేవి?

జవాబు: తాత్విక చింతన, జాతీయ దృష్టి, సాహిత్య సౌరభవం 2 మా

iii) కృష్ణా పత్రిక నిర్వహణలో ముట్నూరి వారికి ఆదర్శమేది?

జవాబు: మద్రాసులో విద్యార్థిగా ఉండగా బిపిన్ చంద్ర పాల్ పత్రిక న్యూఇండియా చదివి దానివల్ల ప్రభావితుడైన కృష్ణారావు, కృష్ణా పత్రికను నిర్వహించడానికి కావలసిన శక్తి యుక్తుల్ని సంపాదించారు. 2 మా

iv) కృష్ణా పత్రికలోని సంపాదక వ్యాసాలు ప్రజల్ని ఎలా ప్రభావితం చేశాయి.

జవాబు: శరపరంపరగా వెలువడే కృష్ణా పత్రిక సంపాదక వ్యాసావళి మహోద్యమంగా, స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిగా నిర్విరామ కర్మ యోగంగా ఉండేది. ప్రజలు ఏ వారానికి ఆ వారం కృష్ణా పత్రిక కోసం ఎదురు చూసేవారు. పత్రిక రాగానే పల్లెటూరిలో రచ్చ బండమీద చుట్టూ నిలబడి విని గంభీర హృదయాలతో దేశ భక్తి సౌరభాన్ని నింపుకొని వెళ్ళేవారు. 2 మా

v) కృష్ణా పత్రిక ఏ లక్ష్యాల కోసం ప్రారంభించ బడింది?

జవాబు: జాతీయ భావాల వ్యాప్తికి సంఘసంస్కరణకు కృష్ణా జిల్లా సంఘం స్థాపించారు. దానికి అనుబంధంగా ఆ లక్ష్యాలను సాధించడానికి కృష్ణా పత్రిక స్థాపించబడినది. 2 మా

విభాగం – సి

4. క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి (200) రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం రాయండి. 1 x10=10 మా

మార్కుల కేటయింపు:

ఉపోద్ఘాతం, వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు 2 మా

విషయ విశ్లేషణలో భాగంగా విషయ ప్రాధాన్యత, పరిజ్ఞానం,

నిశిత పరిశీలన మీద దృష్టి పెడితే 5మా

*జాతీయాలు, సామెతలు సూక్తుల ప్రయోగం 2 మా

*ముగింపులో చక్కని ప్రతిభ చూపిస్తూ ఒక నిర్ధిష్టమైన అవగాహనకు పాఠకుణ్ణి తెప్పిస్తే 1మా

(i) కాలుష్య రహిత భారత్

(ii) పొదుపు – అవశ్యకత

(iii) కేంద్రరాష్ట్రాల సంబంధాలు

(iv) వ్యాయామం – ఆరోగ్యం

విభాగం – డి.

5.క్రింది వానిలో ఒకదానికి అర్ధ సందర్భాల్ని రాయండి. 1x 4=4మా

సూచనలు:

- కవిపరిచయం– పాఠంపేరు, రచయిత పేరు, పాఠ్యభాగ గ్రంధం రాస్తే 1 మా
- సందర్భం ఎవరు ఎవరితో ఏసందర్భంలో అన్నారో రాస్తే 2 మా
- వివరణ – అర్ధవంతంగా వివరణ ఇస్తే – 1 మా

6. క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి. 2x5 = 10మా

i) గొల్కొండ ప్రభువుల సాహిత్య సేవను తెల్పండి?

*. రచయిత పరిచయ రాస్తే 1 మా

*. గొల్కొండ ప్రభువులు చేసిన సాహిత్య సేవను అర్ధవంతంగా వివరిస్తే 3 మా

* ముగింపు – పాఠ్య గ్రంధము నందలి సన్నివేశాలు రాస్తే 1 మా

ii) కవిగా నవలాకారుడిగా అడవి బాపిరాజు విశిష్టత తెల్పండి.

- రచయిత పరిచయ రాస్తే – 1మా
- కవిగా నవలాకారుడిగా అడవి బాపిరాజు విశిష్టతను ప్రమాణంగా వివరిస్తే 3 మా
- చక్కని ముగింపు రాస్తే – 1 మా

III) ఎద్దుకు, యజమాని తండ్రిగల స్నేహాన్ని వివరించండి

- రచయిత పరిచయ రాస్తే – 1మా
- ఎద్దుకు, యజమాని తండ్రికి గల స్నేహం గురించి అర్ధవంతంగావివరిస్తే 3 మా
- చక్కని ముగింపు రాస్తే – 1 మా

7. **ఉపవాచక ప్రశ్నలు:** 1x 8=8

(i) పై పంట నాటిక నామౌచిత్వాన్ని విశద పరచండి?

* ఉపోద్ఘాతం రాసి పై పంట నాటికను పరిచయం చేసినందుకు – 2మా
* రైతు, రైతు భార్య, రైతు కొడుకు శెట్టి షావుకారు పాత్రల వ్రాసినచో – 5 మా
* పేరాల విభజన, విరామ చిహ్నం, ముగింపు వ్రాసినచో 1 మా

(ii) కూతురు పుల్లమ్మ కాపురం విషయంలో తండ్రి మల్లయ్య పడిన ఆవేదన ను వివరించండి.

- ఉపోద్ఘాతం రాసి కనువిప్పు నాటక రచయిత పరిచయం చేసినందుకు 2 మా
- కూతురు కాపురం కోసం మల్లయ్య పడిన ఆవేదనను వివరంగా వివరిస్తే- 5మా
- పేరాల విభజన, విరామ చిహ్నం, ముగింపు 1మా

8. **క్రింది వానిలో ఒక పద్యాన్ని పరిచయంచేసి అన్వయ క్రమంతో ప్రతిపదానికి అర్థంరాసి, తాత్పర్యాలను వేర్కొనండి.** **1x8**=8

* పద్య పరిచయం – పాఠంపేరు, కవిపేరు, మూలగ్రంధం రాస్తే 1మా
*. సందర్భం రాస్తే – 1 మా
*. ప్రతి పదానికి అర్థంరాస్తే – 4 మా
*.తాత్పర్యాన్ని అర్థవంతంగా రాస్తే – 2 మా

9. క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని రాయండి? 1x4=4

* కవిపరిచయం– పాఠంపేరు, కవిపేరు, గ్రంధంపేరు కాలం రాస్తే 1 మా
* సందర్భం: ఎవరు, ఎవరితో ఏ సందర్భంలో అన్నారో వివరిస్తే 2మా
* భావం: వాక్యాన్ని అర్థవంతంగా వివరిస్తే 1 మా

10. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి? 1x8=8 మా

(i) నగరంలో కురిసే వాన ప్రజలకు కలిగించే ఇబ్బందులు ఏవి?

- కవి పరిచయం: ఇతర రచనలు, ఉపోద్ఘాతము వ్రాసినచో – 2మా
- నగర జీవన విధానము, అకాల వర్షము ఇబ్బందులు వ్రాసినచో – 5మా
- అర్థవంతంగా ముగింపు నిస్తే, పేరాలుగా విభజిస్తే– 1మా

ii) సత్యభామ అలుకను శ్రీకృష్ణుడు ఏవిధంగా తొలగించాడు.

* కవి పరిచయం, ఇతర రచనలు, ఉపోద్ఘాతం వ్రాస్తే – 2 మా

* సత్య భామ అలుకను శ్రీకృష్ణుడు తొలగించిన విధానం వ్రాసినచో 5మా

* చక్కని ముగింపు పేరాలుగా విభజిస్తే – 1 మా

11. వ్యాస రూప ప్రశ్నలు – సాహిత్యము = 1x8=8

i) నవల స్వరూప స్వభావాన్ని, వికాసాన్ని వివరించండి.

* నవల పుట్టుక గురించి వివరిస్తే – 2 మా

* నవలలు – ఎన్ని రకాలు – రాస్తే- 2మా

* సమాజంపై నవల ప్రభావం – 3మా

* ఆధునిక నవలలు – ప్రసిద్ధి – 1 మా

ii) శతక లక్షణాన్ని తెల్పి ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి?

* శతకం– పుట్టుక గురించి రాస్తే – 2మా

*శతకం – లక్షణాలు రాస్తే – 2మా

* నీతి – వైరాగ్య శతకముల గురించి రాసినందుకు – 3మా

*ముగింపు, పేరాల విభజన – 1మా

12. కవుల పరిచయం – ఇద్దరు కవుల్ని పరిచయం చేయండి 2x 4= 8

i) కందుకూరి వీరేశలింగం

* కవి పరిచయం – 1మా

* కందుకూరి సంఘ సంస్కరణ దృష్టి – 3 మా

* ఇతర రచనలు – గొప్పతనం – 1 మా

ii) తెనాలి రామకృష్ణుడు:

* తెనాలి, రచనలు, కాలం, బిరుదులు రాస్తే – 1 మా

* తెనాలి, సాహిత్యసేవ, పాండురంగ మహాత్యం గురించి రాస్తే 3 మా

(iii) శ్రీ శ్రీ

- శ్రీ శ్రీ రచనలు, బిరుదులు, కాలం రాస్తే – 1 మా
- అభ్యుదయ కవిత్వం, మహాప్రస్థానం పరిచయం చేసినచో – 2 మా
- చక్కని ముగింపు నిస్తే – 1 మా